విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 21, మే 2025. 4 పేజీలు



రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల అధికారుల సమావేశం

విశాలాంధ్ర- ఉదయగిరి: అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎన్నికల అధికారి ఏ మురళి సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, డబల్ ఎంట్రీలు వివరాలు తెలియ పరచాలని వారిని కోరారు. స్థానిక నియోజకవర్గంలోని తహసిల్దార్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమంలో తహసిల్దార్ లు సిబ్బంది ఉన్నారు.

ట్యాక్స్ రివిజన్ సర్వేకు

అధిక ప్రాధాన్యత కల్పించండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, నగర వ్యాప్తంగా అభి వృద్ధి పనులను చేపట్టేందుకు అవస రమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించ గలమని టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అదనంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ల నియామకం చేపట్టామని తెలిపారు. సర్వే రివిజన్ వంద శాతం పూర్తయ్యేందుకు వీలుగా అడ్మిన్ కార్యదర్శులకు సచివాలయాల వారీగా బదిలీలను చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వలన కలిగే

అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై యువతకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో నషా ముక్త భారత్ అభియాన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ మార్గదర్శకాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి, పొగాకు, గుట్కా,డ్రగ్స్ తదితర మాదక ద్రవ్యాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో, జనసంచార ప్రదేశాల్లో మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయంవలన దుష్ప్రరిణామాలు, చట్టపరంగా అమలవుతున్న శిక్షలపై అవగాహన కల్పించాలన్నారు. పోస్టర్లు, కరపత్రాలు ముద్రించాలన్నారు. కమిటీలోని సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నివారణకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడి మహ్మద్ అయూబ్, సూపరింటెండెంట్ సంధ్యారాణి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర, ఆర్ఐవో వరప్రసాద్, బాలల సంరక్షణ అధికారి సురేష్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- వామపక్ష కార్మిక సంఘ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం విధించిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ, మంగళవారం నాడు,ఏఐటీయూసి, సిఐటియు, ఏఐఎఫ్టి యుటి యు, సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీ నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వామపక్ష కార్మిక సంఘాల రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసి,4 లేబర్ కోడ్లను విధించి, కార్మికులను వీధులు పాలు చేసిందని, వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1886 లో కార్మికుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పనికి ఈరోజు విఘాతం కలుగుతుందని, కార్పొరేట్ యజమానులు, సాఫ్ట్వేర్ యజమానులు 8 గంటలు కాదు, రోజుకు 14 గంటలు పని చేయాలంటే, మోడీ ప్రభుత్వం వాళ్లకి మోకరిల్లి, కార్మికులను నట్టేట ముంచుతుందని ఎద్దేవ చేసారు. పెరిగిన ధరలకు అనుగుణంగా, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోకపోతే, జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా,కోట్లాదిమందితో సమ్మె చేసి నిరసనవ్యక్తం చేస్తామనివారుప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ టీ యూసి, సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీ యూ ఏఫ్ జిల్లా నాయకులు కె ఆంజనేయులు, శంకర్ కిషోర్, సిపిఐ నగర సహాయకార్యదర్శి సిరాజ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగ పట్నం రమణయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, సిఐటి యు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, జి నాగేశ్వరరావు సూర్య నారాయణ, ఐఎఫ్టియు నాయకులు సాగర్ ఏఐఎఫ్టీయూ నాయకులు లతోపాటు పలువురు కార్మిక సంఘాల రైతు సంఘాల అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి ప్రభుత్వాన్ని వెంటనే తమ డిమాండ్లను పరిష్కారం చనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు కార్మిక సంఘాలన్నీ ఒక తాటిపైన నడిచేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని

విస్మరించిన కార్పొరేషన్ అధికారులు,ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని రాజకీయపరంగా గాని ప్రభుత్వపరంగా గాని గుర్తించకపోవడం అనేది చాలా బాధాకరమైన విషయము కనీసం విగ్రహం చుట్టూ పరిశుభ్రత కూడా పాటించకుండా ఉండడంఅనేది చాలా దారుణం దీనిని ఖండిస్తూ మంగళవారం నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలతో ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ప్రకాశం పంతులుకి నివాళులు అర్పిస్తూ జీసస్ స్వతంత్రం కోసం ఆరు అసువులు బాసి రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఆయన వర్ధంతి జయంతిలను గతంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రభుత్వ పండుగ ప్రకటించింది అయితే ఈరోజు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆయన విగ్రహం వద్ద కనీసం శుభ్రంచేయలేదనినెల్లూరు జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులునిరసన వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా సాయంత్రం ప్రకాశం పంతులు విగ్రహా ప్రాంతానంత శుభ్రపరిచి విగ్రహానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడ్లదొన వాసుదేవరావు, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ జిల్లా నాయకులు కేఎల్ నారాయణ, బిఎస్ రంగరాజన్,కనుపర్తి దయశంకర్, రమేష్, జెఎల్ నారాయణ, వరప్రసాద్,మహిళా సంఘం నాయకురాలు ఐ జయలక్ష్మి, సురభి ఉమాదేవి,గడ్డం జయలక్ష్మి, కనుపర్తి నందిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం కూలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు: కావలి ఉదయగిరి రోడ్డులోని బొట్లగుంట వద్ద మంగళవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగి మీద పడటంతో మద్దెల వెంకటేష్ (35) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలకృష్ణారెడ్డి నగర్‌కు చెందిన వెంకటేష్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో అతడు చికెన్ పకోడా బండికి పట్ట కదుతున్నట్లు సమాచారం. ఇంతలో ఊహించని విధంగా విద్యుత్ స్తంభం కూలి అతనిపై పడటంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. ఈ ఘటనపై టూ టౌన్ సీ.ఐ గిరిబాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-కావలి: తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనవడు అద్వైత్ చౌదరి 8వ జన్మదిన వేడుకలను కావలి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం 350 మందికి అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతోనే తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీ అభిమతం కూడా అదేనన్నారు.

జీవో నెంబర్4ను వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: గ్రామ రెవెన్యూ అధికారులను కుదించే జీవో నెంబర్ 4 ను తక్షణం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ స్వప్నకు వింత పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులు ప్రవేశపెట్టిన ఈ జీవో కారణంగా రేషనైజేషన్ కారణంగా గ్రామ రెవిన్యూ అధికారులను తగ్గించే ఈ జీవోను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో కారణంగా మా కేడర్లకు ప్రమోషన్ ఛానల్‌కు, మిగులు సిబ్బందిగా వీఆర్వోల ను నియమించుట, మిగులు సిబ్బంది కారణంగా వీఆర్వోలకు విపరీతమైన పని ఒత్తిడి గురయ్యే ప్రమాదం ఉంటుందని వారు తెలిపారు. సచివాలయం కుదించి గ్రామ రెవెన్యూ అధికారులను ఒత్తిడికి గురికాని వద్దని వారు కోరారు. కాపున రాష్ట్ర, జిల్లా సంఘాల ఆదేశాల మేరకు పై కార్యక్రమం చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులందరూ పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

విశాలాంధ్ర ముత్తు కూరు: కిశోర బాలిక వికాసంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఐసిడిఎస్ పంట పాలెం సెక్టర్ సూపర్వైజర్ సుబ్బమ్మ తెలిపారు. మంగళవారం వల్లూరు పంచాయతీలోని బండ్ల పాలెం అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ బాలిక వికాసం పై తల్లులకు బాలింతలకు కిశోర బాలికలకు అవగాహన కార్యక్ర మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండాకే బాలికలకు వివాహం చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే బాలిక చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై కూడా అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో బాలికలు చదువుకుంటేనే ఆ కుటుంబం బంగారు కుటుంబం గా ఉండే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఆడపిల్లలు అనే చులకన భావాన్ని తల్లిదండ్రులు విడనాడి బాలికల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు శ్రీదేవి, లావణ్య, ప్రభావతి, హెల్పర్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలినేని పాలెంలో కిషోర్ వికాసం అవగాహన

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోలినేనిపాలెం అంగన్వాడీ కేంద్రం నందు సిడిపిఓ శర్మిష్ట ఆదేశాల మేరకు అంగ న్వాడీ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో మంగళవారం కిషోర్ వికాసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాలు బాలికలు చదువుపై దృష్టి పెట్టాలని, బాలికలు అన్ని రంగాలలో ఎదగ దానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం రక్తహీనతను నిరాకరించడం,బాల్య వివాహాలను అడ్డుకోవడం ఆటలు,పాటలు, యోగా ,శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితర విషయాలపై వివరించారు. కిషోర్ బాలికలు గురించి అదే విధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున బాగా నీళ్లు తాగాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె ప్రసన్న, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్

చట్టాలను రద్దు చేయాలి:ఏఐటియూసి, సిఐటియు

విశాలాంధ్ర-కావలి: దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి మోడి సర్కార్ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వేంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటియూసి, సిఐటియు మున్సిపల్ వర్క్స్ యూనియన్ వ్యవసాయ రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కావలి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మార్కెట్ల వరకు ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా నాయకులు మల్లి అంకయ్య సిఐటియుసి గౌరవ అధ్యకులు పసుపులేటి పెంచలయ్య సిపిఐ ఎంఎల్ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం చేసి తెచ్చుకుంటే నరేంద్ర మోడి ప్రభుత్వం 12 గంటల పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావటం కార్మిక లోకాన్నికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని కార్మికులకు కనీస అవరాలను కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాట మాడుతున్నాయని మున్సిపల్ అంగన్వాడి ఆశ గ్రామ పంచాయితీ కార్మిక ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈపిఎఫ్ సౌకర్యం లేకపోవటం కనీస వేతనాలు అమలుకాకపోవటం చాలా విడ్డురంగా ఉందని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అములు చేయాలని ఉపాధీ హామి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని ప్రభుత్వం రంగ సంస్థలు ప్రైవేట్ పరంకాకుండ అపాలని దేశంలో రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాంట్రాక్టుఅవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినేట్ చేయాలని స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు సామాజిక భద్రత అమలు చేయాలి బిల్డింగ్ భీడి ఆటో కార్మిక సంక్షేమ పధకాలను లేబర్ వేల్ఫేర్ బోర్డును పునరుద్ధరిం చాలని ముఠా రవాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని కొనసాగించాలని కార్మిక సమస్యలను డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారించాలని లేని యెడల జులై 9 న దేశ సార్వత్రిక సమ్మె నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి మున్సిపల్ వర్క్స్ యూనియన్ అధ్యక్షులు అదినారా యణ ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు స్త్రీ శక్తి జిల్లా నాయకురాలు శ్యామల నరసింహారావు శ్రీను పాల్గొన్నారు.

మల్లికార్జున యాదవ్‌కు సన్మానం

విశాలాంధ్ర-ముత్తుకూరు : స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నూతనంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నీలం మల్లికార్జున యాదవ్ కు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మంగళవారం సన్మానం చేశాయి. ఈ సందర్భంగా హెల్పింగ్ నేచర్ సేవా సంస్థ నాయకులు భాస్కర్ నాయుడు, శివాజీ ఫౌండేషన్, హరిహరాదుల సేవా సమితి, అల్తూరు ఆదిశేషయ్య ఫౌండేషన్ సన్మానాన్ని చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నాయకులు మాట్లాడుతూ నీలం మల్లికార్జున యాదవ్ హెల్పింగ్ నేచర్ ఫౌండేషన్కు ఉపాధ్యక్షులుగా కూడా పనిచేస్తున్నారు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో పలుమార్లు రక్తదాన శిబిరాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన కూడా రక్తదానం చేశారని తెలిపారు. మొదటినుండి ఇతరులకు సేవ చేయాలన్న ఆలోచనతో ఉన్న మల్లికార్జున యాదవ్ కు తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీ అధ్యక్ష పదవులను ఇవ్వడం సుభచూచికమని తెలిపారు. ఇప్పటికే ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థల నాయకులు పొందు రంగయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు శంకర్, ముత్యం గౌడ్, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక కిట్లుపంపిణీ చేసిన సెంట్రల్ టీం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల క్షేమం కోసం క్రియాశీలక తో సభ్యత్వం చేయించిన ఘనత అధ్యక్షులు పవన్ కళ్యాణ్దే... తనని ఎంతగానో ప్రేమిస్తున్న కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా సాగిన యజ్ఞం జనసేన క్రియాశీలక సభ్యత్వం...క్రియాశీలక సభ్యత్వం చేసిన ప్రతి ఒక్కరికి ఐడెంటిటీ కార్డులు అందరి అందేవిధంగా చూడాలి అన్నా నెల్లూరు సిటీ పర్యవేక్షకులు,జిల్లా ప్రధాన కార్యదర్శి, కిషోర్ గునుకుల, జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం గోమతి నగర్ నందు పవన్ కళ్యాణ్ సెంట్రల్ టీం ఈరోజు క్రియాశీల వాలంటీర్లకు మెంబర్షిప్ ఐడీ కిట్లను అందజేశారు. నెల్లూరు సిటీ రూరల్ కు సంబంధించిన క్రియా వాలంటీర్లకు కిట్లు అందజేయడం జరిగింది.ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎంతో ఆసరా లభించింది. ఒకరితో మొదలై దాదాపు 12 లక్షల మందికిపైగా సభ్యత్వం నమోదు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.జన సైనికులు గర్వంగా భావించే క్రియాశీల సభ్యత్వం ఐడి కార్డులు ప్రతి ఒక్కరికి అందజేసేందుకు గత సంవత్సరాల్లో పేర్చుకునేందుకే చాలా ఇబ్బంది పడ్డావి డివిడిగా గ్రేడ్చేసి ప్రతి నియోజకవర్గానికి, ప్రతి వాలంటరీ కి అందే విధంగా సెంట్రల్ టీమ్ చాలా కృషి చేశారు...అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన వ్యూహంతో మనం ఎంత పని చేసామో అంతకు రెట్టింపు గౌరవాన్ని మర్యాదని మనకి ఇచ్చారు.ఇదే హుందాతనాన్ని రేపటి సభ్యత్వాలను రెట్టింపు చేసి చూపుతాం... జనసేన పార్టీ జిల్లా పర్యవేక్షకులు ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ గారి సహకారం తో మునుపున్నడు లేని విధంగా నెల్లూరు జిల్లాలో అత్యధికంగా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా సభ్యత్వం నమోదు చేసిన వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందనల సందేశం తెలిపారు.మీ క్షేమమే వారి ఆశయమని కూడా తెలిపారు.

బోరుమన్న విద్యుత్ వినియోగదారులు

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడులోని పలు వ్యాపారాలకు చెందిన కరెంటు వినియోగ దారులు అధిక బిల్లులు రావడంతో లబోదిబోమంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. నెలలు గడిచిన కిందిస్థాయి సిబ్బంది సరిగా సమాధానం చెప్పకపోవడంతో యధాస్థాయిగా బిల్లులు రావడంతో చేసేది ఏమీ లేక ఉలవపాడు కు చెందిన వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం సీఎంవో కు ఫిర్యాదు చేశారు ఇంతతో ఒంగోలు ఎస్సీ సదరు ఫిర్యాదారుడు ఇంటికి వచ్చి పరిశీలించి ఆటోమేటిక్ కెపాసిటర్ బిగించుకోవాలని అలా లేని పక్షంలో అధికంగా బిల్లులు వచ్చే అవకాశాలు ఉన్నాయని సానుకూలంగా సెలవిచ్చారు అయితే సదరు కెపాసిటర్ బిగించాలంటే వినియోగదారులకు సుమారు 20 నుంచి 35 వేల రూపాయిలు అధిక భారం తప్పేలా లేదు ఈ విషయం గత మూడు నెలల నుండి కిందిస్థాయి సిబ్బంది అయినా లైన్మెన్ అడగగా వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తూ కెపాసిటర్ లేకుండా మరియు మిషన్ ఆన్ చేసేటప్పుడు ఒకసారి కెపాసిటర్ ఆన్ చేసి మిగతా టైంలో ఆఫ్ చేయాలని మిడిమిడి జ్ఞానంతో సలహా ఇచ్చారు ఇంతటితో సదరు వాటర్ ప్లాంట్ నిర్వాహుడు నెత్తిన లక్ష రూపాయల భారం పడింది ఈ భారం ఎవరు తీర్చాలంటూ తన ఆవేదనను ఎస్సీ ముందు విన్నవించుకున్నారు అయితే బిల్లును తగ్గించడంలో ఎవరు ఏమి చేయలేరు కాబట్టి రెండు విడతలుగా మూడు విడతలుగా చెల్లించుకోవాల్సిందిగా కొంత ఉపశమనం మాటలు మాట్లాడిన అవగాహన లేని కనీస పరిజ్ఞానం లేని లైన్మెన్ చెప్పిన మాటలు వినియోగదారులు నిలువునా ముంచేసాయని లబోదిపోమన్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ వారు కొత్త మీటర్లు మిగించే సమయంలో వినియోగదారులకు అవగాహన కలిగించి వారి సమ్మతితోనే కొత్త మీటర్లు బిగించాలని ఎస్సీ గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కందుకూరు డి ఈ మరియు సింగరాయకొండ ఏ డి ఉలవపాడు లైన్ ఇన్స్పెక్టర్ ఉండగా అన్నిటికీ బాధ్యులైన అసలు వ్యక్తి మాత్రం దూర దూరంగా నక్కినక్కి ఏం జరుగుతుం దా అని గమనిస్తూ భుజాలు తడుముకునే పనిలో పడ్డాడు. వచ్చిన ఎస్సీ వినియోగదారులకు అవగాహన కలిగించండి అని వెళ్ళిపోయారు.

ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎపిఒ

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలంలో మూడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఏపీఓ రాజమ్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలోని చెర్లోపల్లిలో స్మశానం అభివృద్ధి పనులను ముందుగా పరిశీలించామని మనుబోలు పంచాయితీ బద్దెవోలు రోడ్డు సమీపంలో కాలువ పూడిక తీత పనులు పరిశీలించామని అంతేకాకుండా మడమనూరు గ్రామంలో హర్టికల్చర్ కింద రెండు పనులు మంజూరు అయ్యాయని పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరోజు 15 పనుల్లో జరుగుతున్న గ్రామాలకు వెళ్లి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. తమకు ఇచ్చిన టార్గెట్లో పూర్తి చేస్తూ ఉపాధి కూలీలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం 100 రోజు పనులను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మడమనూరు టిడిపి నాయకులు నూనె లక్ష్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణయ్య, సునీల్, సిబ్బంది గిరి పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాస్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాపూరు సెక్టార్ నవా పేట ఎస్సీ కాలనిలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజ ర్ రాధిక అద్వార్యాన శుక్రవారం కిశోర్ వికాసం కార్యక్ర మం నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా తల్లులకు,కిశోరి బాలి కలకు వివక్షత పై అవగాహనకల్పిం చడం జరిగింది.ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాధిక మాట్లాడుతూ ఆడ మగ అని తేడా లేకుండా కిషో ర్ బాలికలను చదివించడం ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేయించడం తల్లిదండ్రులు ఆడ మగ తేడా చూపించి ఆడపిల్లలను చదువు దగ్గరగాని ఇంట్లో వాళ్ళకి ఇచ్చేటు వంటి ఆహారం దగ్గర గాని ఎవరు గాని లింగ వివక్షత చూపించకుండా మగ పిల్లలతో పాటు సమానంగా ఆడపిల్లల్ని కూడా చదివించి ఉద్యో గం వచ్చేవరకు కూడా వారి యొక్క బాధ్యత వహించవలనని చెప్పి తల్లిదండ్రులందరికి కూడా తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపర్వైజర్ బి. రాధిక మరియు మహిళా పోలీస్ ఎస్కే ఆరిఫా అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి సుభాషిని హెల్పర్ పద్మ మరియు కిషోర్ బాలికలు, తల్లు లు పాల్గొన్నారు.

రెండవ పంటకి సాగునీటిని విడుదల చేసిన అధికారులు

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి చెరువు దక్షిణ కాలువ నుండి రెండవ పంటకి సాగునీటిని సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి విడుదల చేశారు.ఈ సందర్భంగా కేశవ చౌదరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా పని చేస్తోందని తెలిపారు. రెండో పంట సాగు కోసం నీటిని విడుదల చేయడం సంతోషదాయకమని, సోమశిల ప్రాజెక్టు చరిత్రలో రెండోవ పంటకు మొత్తం ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి అని తెలిపారు,దీని ద్వారా సుమారు 35 వేల ఎకరాలకు నీరందుతుందని.. నేటి నుండి 4 నెలల వరకు దక్షిణ కాలువకి నీరు వస్తాయని తెలిపారు, ఈ సందర్భంగాఈ ఈ మల్లికార్జున మాట్లాడుతూ, రైతులు ఆరు తడి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జేతు నారాయణ రాజు, టీడీపీ నాయకులు,రఘు రామిరెడ్డి, గడ్డం కిషోర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు చల్లా విజయ్ భాస్కర్ రెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి , డాక్టర్ రాజేష్, సీనియర్ బీజేపీ నాయకులు దండు పెంచలయ్య(డీపీ) తదితరులు పాల్గొన్నారు.

మంత్రినారాయణ

ప్రభుత్వ భూముల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు : మల్లినిర్మల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి అవుతున్న చోద్యం చూస్తున్న అధికారులు. పేదల ఇల్లులు తొలగించే విషయంలో చూపుతున్న ఉత్సాహం, ప్రభుత్వ భూములను, స్థలాలను కాపాడే విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు. కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను ,భూములను అమ్మేస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదు.అధికారులు చర్యలు చేపట్టలేదు అన్ని ఆధారాలతో మీడియా సమావేశంలో తెలియ చేస్తాను.మంత్రి నారాయణఎన్ని రోజుల్లో మీరుఅన్నమాటలు నిలబెట్టుకోగలరు అని, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల ప్రశ్నించారు. ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటాం అని,క్యాంపు కార్యాలయ సమావేశంలో మంత్రి నారా యణ మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందనిఆమె అన్నారు .పైకెమో పుచ్చకాయ మాటలు మాట్లాడుతూ ప్రజాధనాన్ని దోచుకుంటున్న వారినిచూసి చూడనట్టు ఉండడం,ఇసుక కబ్జా విషయంలో కూడా అన్నీ తెలిసి ఏమీ తెలియనట్టు ఉండడం,భూములకబ్జా విషయం కూడా అన్నీ తెలిసి ఏమీ తెలియనట్టు ఉన్న మంత్రి నారాయణకి ఉత్తమ నటుడు అవార్డుని ఇవ్వచ్చు అని ఆమె అన్నారు. ప్రభుత్వ భూములు ,స్థలాలు కబ్జా అయ్యాయి అన్న విషయంనారాయణకిపూర్తి సమాచారం ఉంది అన్నారు. ఒక్క ప్రభుత్వ భూమిని అయిన మీరు స్వాధీనంచేసుకొని మీడియా సమావేశంలో చెప్పగలరా.లేదంటే మేము వస్తాం, మీకు, మీడియా మిత్రులకు భూములు చూపించగలం. మీరుమాతో వస్తారా అని నిర్మల అన్నారు. ఇసుకకబ్జాజరుగుతుంటేనే చూసి చూడనట్టు ఉంటున్న మీరు, ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అప్పజెప్పే పనిచేయగలరా, అని ఆమె అన్నారు. నెల్లూరు నగర ప్రజలు కూడ మీరు ఇచ్చిన ప్రజా సంక్షేమ పథకాల కోసం ఎదురు చూస్తున్నారు అని తెలియజేశారు. నేతి బీరకాయలో నెయ్యిఎలా ఉండదో ,మీ మాటలలో నిజాయితీ కూడా అలానే. అని నిర్మలఎద్దేవా చేశారు.మీకు చిత్తశుద్ధి ఉంటే మీ మాట నిలబెట్టుకోవాలని, కోట్లువిలువ చేసే ప్రభుత్వ భూములను,స్థలాలను ప్రభుత్వానికి అప్ప చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ విషయంలో వైఎస్ ఆర్సిపి నిజయితీగా ప్రజల

మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: మెదడులో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు. మెదడులోని అత్యంత కీలకమైన ప్రదేశంలో ఏర్పడ్డ కణితిని 5గంటల ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా తొలగించారు. దీనిపై మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్ విలేకరుల సమావేశంనిర్వహించి వివరాలను వెల్లడించారు. గూడూరు సమీపంలోని చెంబర్తి గ్రామానికి చెందిన 50 ఏళ్ల లక్ష్మీ ఉన్నఫళంగా కింద పడిపోయింది. భర్త ఇతర కుటుంబసభ్యులు పరిశీలించగా కాలు, చేయి చచ్చుబడిపోయినట్లు గుర్తించి నెల్లూరులోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించేలోగా ఆమె కోమాలోకి వెళ్లిపోయిందని డాక్టర్ గంగపట్నం దినేష్ వెల్లడించారు.అక్కడ నయం కాకపోవడం తో నెల్లూరులోని మరో ఆసుపత్రికి తరలించారని అక్కడా నయం కాకపోవడంతో కొందరి సూచనల మేరకు చెన్నైకి తరలించారన్నారు. అయితే నెలలు గడుస్తున్నా ఆరోగ్యంలో ఎలాంటి పురోగతి లేకపోగా ఇంకా కోమాలోనే ఉండటంతో నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ కు తీసుకొచ్చినట్లు డాక్టర్ దినేష్ వెల్లడించారు. తామువరీక్షలు నిర్వహించగా మెదడులోని అత్యంత కీలకమైన ప్రదేశంలో కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే శస్త్ర చికిత్స చేయాలని కుటుంబ సభ్యులకు వివరించగా వారు సమ్మతితో శస్త్ర చికిత్స నిర్వహించామని చెప్పారు. దాదాపు 5 గంటల పాటూ శ్రమించి మెదడులోని లోతైన బ్రెయిన్ స్టమ్ ప్రదేశంలో ఏర్పడ్డ కణితిని విజయవంతంగా తొలగించామని డాక్టర్ దినేష్ తెలియజేశారు. మెదడులో శస్త్ర చికిత్స నిర్వహించే క్రమంలో సాధారణంగా కణితి పక్కనున్న భాగాలు దెబ్బతినే ప్రమాదముందని, కానీ తాము అలాంటివి లేకుండా చాలా జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామన్నారు. శస్త్ర చికిత్సతర్వాత కూడారోగి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు.ప్రతీ రోజూవ్యాయామం, ఫిజియోథెరపి నిర్వహించామని పేర్కొన్నారు. రోగి కోమాలో నుండి బయటకు రావడమే కాకుండాపూర్తిగా కోలుకుందని, ప్రస్తుతం ఆమె పనులు ఆమె చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగిస్తున్నారని వెల్లడించారు. రోగి కుటుంబం పేదవారు కావడంతో ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. రోగిని డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ గంగపట్నం దినేష్ వెల్లడించారు. న్యూరాలజీకి సంభందించి మెడికవర్ హాస్పిటల్ లో అధునాతన వైద్యం అందుబాటులోఉందని,రోగులు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రోగి లక్ష్మీ భర్త పెంచలయ్య మాట్లాడుతూ చనిపోతుందన్న భయంతో వచ్చిన తమకు ధైర్యం చెప్పి, విజయవంతంగా ఆపరేషన్ చేసి తన భార్యను బ్రతికించి, పూర్తి ఆరోగ్యంతో తమకు అప్పగించిన డాక్టర్ గంగపట్నం దినేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ గంగపట్నం దినేష్ తో పాటూ మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, న్యూరో విభాగం వైద్యులు, సిబ్బంది, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు.

పశువులకు అనుకూలంగా నీటితోట్టెలు నిర్మించాలి

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని తెగచర్ల గ్రామంలో పశు వులు నీరు త్రాగుటకు నీటి తొట్టెలు కట్టి ఉన్నారు. సచివాలయం ముం దు ఒకటి, వెంకయ్య స్వామి గుడికి మినరల్ వాటర్ ట్యాంక్ మధ్యలో ఒకటి కట్టి ఉన్నారు. వీటి వల్ల పశు వులకి ఎటువంటి ఉపయోగం లేద ని, చిన్న పిల్లలు ఆ తొట్టిల్లోకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నా రని. వీటిని అక్కడ నుండి తొలగిం చి పశువులకి అనుకూలం అయినా స్థలాలలో వీటిని కట్టవలసిందిగా కోరుకుంటున్నారని. ఈనెల 17 వతేది మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతం లో ఒక బాలుడు ఆడుకుంటూ ఆ నీటి తొట్టి లో పడిపోయాడు.సమ యానికి పక్కన ఉన్న పిల్లలు ఆ పిల్ల వాడిని కాపాడారు. కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి ఆ తొట్టిలను పరిశీలించి పశు వు లకు ఉపయోగకరంగా తొట్టెలను కట్టించి, పిల్లల ప్రాణాలను కూడా దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరు కుంటున్నామని తెగచర్ల గ్రామ స్థానికులు తెలియజేసారు.

కేవీ సుధాకర్ రాజుమృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అన్నమాచార్య ఆరాధన సమితి అధ్యక్షులు కేవీ సుధాకర్ రాజు అనారోగ్య కారణాలతో సోమవారం సాయంత్రం ఐదు గంటలకి మరణించినారు వారి మృతికి సంతాపం తెలియజేస్తున్నామని సిపిఐ నెల్లూరు నగర కార్యదర్శి అరిగేల నాగేంద్ర సాయి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిల్లా జిలాని ఖాన్, నగర సమితి సభ్యులు సుధాకర్ రాజు అల్లుడు ప్రత్యూష, కళాకారుడుదోర్నాల హరిబాబు, జర్నలిస్ట్ దయాశంకర్, నాగేంద్ర పలువురు నగర ప్రముఖులు ఆయన మృతిపట్ల సంతాపాన్ని తెలియజేస్తున్నారు.

మినీ మహానాడుకు తరలిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు: ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు మనుబోలు మండలం అక్కంపేట టిడిపి నాయకులు అమీర్ భాష, నేతృత్వంలో కోదండ రామిరెడ్డి ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం చెముడు గుంటలో నిర్వహిస్తున్న మినీ మహానాడుకు 24 మందిని తరలించారు. గ్రామంలో నాయకులు కార్యకర్తలను సమీకరించి మినీ మహానాడుకు తరలి వెళ్లారు. టిడిపి జిందాబాద్, సోమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. పార్టీ ప్రతి కార్యక్రమాన్ని మైనార్టీ నేత అమీర్ భాష ఆధ్వర్యంలో తమకంటూ ప్రత్యేక స్థానం సంప దించుకున్నారు. అదేవిధంగా నీటి సంఘం అధ్యక్షులు కోదండ రామిరెడ్డి ఆయనకు సహకరిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వేణు తదితర టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

మందాడి చెరువును పరిశీలించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం ముసునూరులోని మందాడి చెరువును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ, ఇతర ఏర్పాట్లకు సంబందించిన పలు అంశాలను ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. మందాడి చెరువు వద్ద త్వరలోనే ఒక కొత్త రూపు తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

2 నుంచి చెంచుమహాలక్ష్మి అమ్మవారి మహెూత్సవము

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: శ్రీ చెంచుమహాలక్ష్మి అమ్మవారి సహస్ర కలిశాభిషేక మహెూత్సవ కార్యక్రమాలను, ఈనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదూరు చంద్రశేఖర్ (స్వామి) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కోటమిట్ట గుంట ప్రాంతంలో వెలసిన శ్రీ చెంచుమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వద్ద శాస్త్రోక్తంగా మహెూత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22, 23 తేదీలలో వైభవంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలిరోజు సాంప్రదాయకంగా నిర్వహించే ఆటపాటల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న శాస్త్రవేత్తంగా చెంచుమహాలక్ష్మి అమ్మవారికి పాలు, గంధము, తేనె, నారికేల జలములతో అభిషేకములు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజల నిర్వహణ, పల్లకి సేవ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమములు జరపనున్నట్లు తెలిపారు. ఈ మహెూత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, దైవదర్శనం పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు.

నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు: కందుకూరు పట్టణంలోని తానికొండ కష్టాలులకు చెందిన మద్రిపూడి సింగయ్య కుమార్తె హారిక చౌదరి వివాహం సందర్భంగా మంగళవారం ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై హారిక చౌదరిని ఆశీర్వదించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నార్ని రోశయ్య తదితరులు వున్నారు.

మల్లికార్జున్ యాదవ్‌కు అభినందనలు

విశాలాంధ్ర- ముత్తుకూరు : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైన నీలం మల్లికార్జున యాదవ్ ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఇటీవల టిడిపి మండల కార్యదర్శిగా పనిచేసిన నీలం మల్లికార్జున యాదవ్ ను మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే నియోజకవర్గంలో జరిగిన మినీ మహానాడుకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సమీకరించి మినీ మహానాడులో మండలానికి చెందిన వారు అధికంగా పాల్గొనేలా చేశాడు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ కార్యాలయం పరిపాలనాధికారి శివ భాస్కర్, ఈఓపిఆర్డి హేమంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సునీల్, బ్రహ్మదేవం పంచాయతీ కార్యదర్శి లెనిన్, లు పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యం గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

శ్వాసపై ధ్యాసతో యోగాను సాధన చేస్తే

ఆసుపత్రులకు వెళ్ళనవసరం లేదు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్వాసపై ధ్యాసతో యోగాను సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్ళనవసరం లేని ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.జూన్ 21నఅంతర్జాతీయయోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మెగా యోగాసాధనలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రంలోని విశాఖకు వస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యోగ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లాలో రాబోయే నెలరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యోగాను నిత్యం సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్లవలసిన అవసరం తగ్గుతుందన్నారు. అందరి జీవితాల్లో యోగా భాగమవ్వాలన్నారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో యోగకార్యక్రమాలునిర్వహించాలని, వీలైనంత ఎక్కువ మందికి అవగాహన కలిగించేందుకు కృషి చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభించాక జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో యోగ సాధన పై అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా రాబోయే నెల రోజులు ఒక ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ తయారుచేసుకొని ప్రతి గ్రామంలో యోగసాధన చేసేవిధంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులు, వాకర్ క్లబ్ సభ్యులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ యోగాసనాలు చేశారు. ప్రాణాయామం, నాడీ సాధన, భుజంగాసనం, శలభాసనం తదితర ఆసనాలను విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్సాహంగా చేశారు. చివరగా నయాగ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వకృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలైన చిన్నారులకు జిల్లా కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ యతిరాజ్, సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహక ప్రతినిధులు విగ్నేష్, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

కందుకూరు నిరసన ర్యాలీలో సిఐటియు డిమాండ్

విశాలాంధ్ర -కందుకూరు: కేంద్ర ప్రభుత్వం విధించిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ, మంగళవారం నాడు, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంకమ్మ దేవాలయం దగ్గర నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసి,4 లేబర్ కోడ్లను విధించి, కార్మికులను వీధులు పాలు చేసిందని, వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1886 లో కార్మికుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పనికి ఈరోజు విఘాతం కలుగుతుందని, కార్పొరేట్ యజమానులు, సాఫ్ట్వేర్ యజమానులు 8 గంటలు కాదు, రోజుకు 14 గంటలు పని చేయాలంటే, మోడీ ప్రభుత్వం వాళ్లకి మోకరిల్లి, కార్మికులను నట్టేటముంచుతుందని ఎద్దేవచేసారు. పెరిగిన ధరలకు అనుగుణంగా, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోకపోతే, జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా, కోట్లాదిమందితో సమ్మె చేసి నిరసన వ్యక్తం చేస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, ఎస్ ఎ గౌ స్, జీవివి కుమార్, గుడ్లూరు మండల కార్యదర్శి, కొట్టే వెంకయ్య,, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్ డి గౌస్ బాషా, డి వై ఎఫ్ ఐ గుడ్లూరు మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, సుంకర విజయలక్ష్మి, అంగన్వాడి ఉలవపాడు ప్రాజెక్టు లీడర్, సిహెచ్. ఇందిరావతి,కందుకూరు లీడర్, ప్రభావతి, సీఐ టి యు నాయకులు, ఎస్ పవన్ కుమార్, ఎన్ తిరుపాల్, గుడ్లూరు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, చేవూరు సైమాన్, బెల్లంకొండ నారాయణ, రైతు సంఘం నాయకులు, దామా కృష్ణయ్య, డిఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాకు రక్షణ కల్పించి న్యాయం చేయండి

-బాధితురాలి ఆవేదన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించి న్యాయం చేయాలని, నగరంలోని లక్ష్మీపురానికి చెందిన బాధితురాలు కే.కవిత అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2006వ సంవత్సరం ఆత్మకూరు నివాసి బాలకృష్ణతో తనకు వివాహమైందని తెలిపారు. కాలక్రమేన 2018 వ సంవత్సరంలో తన భర్త నుంచి విడాకులు తీసుకొని స్వతంత్రంగా జీవిస్తున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయురాలిగా పనిచేశానని తెలిపారు. తాను పనిచేస్తున్న స్కూల్ లో ఒక విద్యార్థి తండ్రి ఈ.కృష్ణయ్యతో తనకు పరిచయం ఏర్పడిందని తెలిపారు. పరిచయమైన వ్యక్తి పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. నగదు అవసరమని పలుమార్లు అతను, తన నుంచి లక్షల రూపాయలు అప్పుగా నగదు తీసుకున్నట్లు తెలిపారు. అతను నుంచి తనకు వేధింపులు మొదలయ్యాయని తాను గుర్తించి, వేరొక చోటికి తాను నివాసం మార్చుకున్నానని తెలిపారు. అయినప్పటికీ ఆ నివాసం గుర్తించి, కృష్ణయ్య తనను అనేక విధాలుగా బ్లాక్ మెయిల్ చేస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. కృష్ణయ్య నుంచి తనకు ప్రాణహాని ఉందని తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. అధికారులు విచారణ జరిపి, తనకు ప్రాణ రక్షణ కల్పించి, కృష్ణయ్య పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు.

నేటినుండి హనుమజ్జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: నగరంలోని మూలపేట చెప్పండివారి తోట ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈ21వతేదీనుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాండురంగ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి భక్త బృందం, ఇసనాకుల మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుంచి 24వ తేదీ వరకు శాస్త్రోక్తంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ దర్శనం పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించాలని పిలుపునిచ్చారు.